News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :335 | ఖమ్మం | ఆదివారం,జనవరి 14, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## రూ.4,256 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాండి

కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి గోయల్‌ను కలిసిన రేవంత్ రెడ్డి
- పౌరసరఫరాల శాఖకు రావాల్సిన నిధులపై చర్చించిన సీఎం

వివరాలు 2లో..

# కాళేశ్వరంపై విచారణ స్టార్ట్

- ఫైళ్లను విజిలెన్స్ పరిశీలిస్తోంది
- త్వరలో సిట్టింగ్ జడ్జితో కమిషన్
- భారీగా అప్పు చేసిన గత ప్రభుత్వం
- రైతులకూ ప్రయోజనం చేకూర్చలేదని వెల్లడి
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలు, లోపాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇవాళ జలసౌధలో ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తాము స్వాధీనం చేసుకున్న ఫైళ్లను విజిలెన్స్ విభాగం క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. త్వరలోనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని చెప్పారు. ఇందుకోసం హైకోర్ట్ చీఫ్ జస్టిస్ కు లేఖ రాసినట్టు తెలిపారు. ఐడీసీ పరిధిలో ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. వచ్చే ఐదేండ్లలో ఏ ప్రాజెక్టులలో కొత్త ఆయకట్టు ఎంత ఇస్తున్నామనే సమాచారం సిద్ధం చేయాలని, కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఎప్పటివరకూ నిర్మాణం పూర్తవుతాయని అధికారులతో చర్చించారు. ఏయే ప్రాజెక్టు ద్వారా ఎంతమేర సాగు జరుగుతుంది, మరిన్ని ఎకరాలకు నీరు అందించే అవకాశాలపై చర్చ జరిగింది. కొత్త ఆయకట్టు వివరాలపై ఇరిగేషన్ సెక్రటరీ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్‌లతో ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై మంత్రి ఉత్తమ్ సమీక్షించారు.

**అప్పులు తెచ్చినా ఫాయిదా లేదు**

ఏడాది చివరి (డిసెంబర్)కి 4.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇతర శాఖలతో పాటు నీటిపారుదల శాఖలోనూ భారీగా అప్పులు చేసిందన్నారు. ఖర్చులు చేసినా, అప్పులు తెచ్చినా అందుకు తగ్గట్లుగా రైతులకు ప్రయోజనం చేకూరలేదన్నారు.

తమ ప్రభుత్వం అవసరం మేరకే ఖర్చులు చేస్తుందని, చేసిన ప్రతి రూపాయికీ విలువ ఉండేలా పనులు చేస్తామన్నారు.



## ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ...
: మాజీ మంత్రి హరీశ్ రావు

ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దని హితవు

ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని వ్యాఖ్య

వివరాలు 2లో..




## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఆయన ప్రత్రికా ప్రకటనను విడుదన చేశారు. ప్రతి ఇంట్లో పండుగ వాతావరణంతో కలకలలాడాలని ఆకాంక్షించారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని వేడుకున్నారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని పేర్కొన్నారు. సకలజన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.



# సంస్కృతి సంప్రదాయాల సంక్రాంతి

భారత దేశం పుణ్య భూమి. వేద భూమి,ధర్మ భూమి, దైవ భూమి, కర్మ భూమి,జ్ఞాన భూమిగా పేరొందింది. వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు పుట్టినదిక్కడే! అవి భారతీయుల నిత్య జీవితాల మీద తమవైన ముద్ర వేసాయి.అందుకే మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శప్రాయం అయ్యాయి.భారతదేశం ప్రపంచానికే దిక్సూచి అయ్యింది.

భావితరాల భవిష్యత్తుకు మనోవికాసానికి,సామాజిక చైతన్యానికి, పండుగలు వారధుల లాంటివి!. అవే మన భారతీయతకు ఆలవాలం. సంస్కృతి సంప్రదాయాల సామాజిక ప్రయోజనం ను తెలియజేయడమే పండుగల అంతరార్థం. కానీ మనం నేటి ఆధునిక యుగంలో అభివృద్ధి-సాంకేతికత అనే పేరుతో మన భారతీయతనే మరుస్తున్నామా? అని ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనిపిస్తోంది.

భారతీయ సంస్కృతిలో అనూచానంగా ఆచరిస్తున్న పండుగలన్నీ ఒక్కొక్కటి ఒక్కొక్క పరమార్థాన్ని ప్రబోధిస్తుంటాయి. దానిని గ్రహించి గమించగలిగితే ప్రగతి సిద్ధిస్తుంది. ప్రతీ పండుగనూ భౌతిక దృష్టితో కాకుండా దాని నేపథ్యాన్ని తాత్విక దృష్టితో దర్శించుతూ సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా దానిని అన్వయించుకోగలిగితే అది సామాజిక వికాసానికి దోహదపడుతుంది. ఈ కోణంలో భారతదేశానికి వెన్నెముక అయిన కృషివలుని పండుగ పరమార్థాన్ని తెలుసుకుందాం!

## "భోగి"

సాధారణంగా భోగి పండుగ రోజు లౌకికంగా ఉండే వ్యర్థ పదార్థాలను భోగి మంటల్లో వేస్తాం! తాత్విక కోణంలో ఈ చర్య పరమార్థం ఏమిటంటే మానవుడు అరిషడ్వర్గాలను అగ్నిలో దహింప చేసి విశుద్ధ హృదయముతో నిలవాలని సూచన.

ఆధునిక కాలానా ఈ అరిషడ్వర్గాల ల ప్రభావ ఫలితాలలోకి వెళితే.... నేడు మనిషి ప్రధానంగా సాంకేతిక ప్రగతిని సాధించి విశ్వాన్ని అనుసంధానము చేసినా సంఘ జీవితత్వం కోల్పోతూ ఉన్నాడు, ఫలితంగా తన స్వార్థం కోసం సాటి మనిషిని సమస్యల ఊబిలోకి నెట్టే మృగత్వం అలవర్చుకుంటున్నాడు. తోటి వారి ఎదుగుదలకు చేయూత ఇవ్వకపోగా అక్కర్లేని అసూయను ఆవహింప చేసుకొని, అవతల వారిని ఇక్కట్ల పాలు చేసే పైశాచికత్వం ప్రదర్శిస్తున్నాడు. ఇది ఎంత మాత్రం వాంఛనీయం కాదు. ఈ వక్రబుద్ధి పర్యావసానమే సంఘంలోనే కాదు తన కుటుంబములోనూ మానవీయ బంధాలను కోల్పోతున్నాడు. కనుక మనిషి తనలోని వంచన, కపటత్వం, అసూయ లను వీడి తాను ఎదుగుతూ... తోటి వారి ఎదుగుదలకు తోడ్పడుతూ సహకారం ప్రాతిపదికగా సమిష్టిగా వికసించి తద్వారా సమాజ పురోభివృద్ధికి దోహదపడాలి. మనిషి ఈ దిశలో మారకపోతే అతని ప్రవర్తనే అతని పతన హేతువుగా మారే కాలం పొంచి ఉందని మరువ రాదు, తస్మాత్ జాగ్రత.!కనుక
ఈ భోగి మంటలలో పూర్వోక్త దుర్గుణాలను వేసేసి సంఘ జీవితత్వం అలవర్చుకుందాం. వాటిని త్యజించి విజయాన్ని ఇచ్చే మంచిని స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నామనే సంకేతంగా దీన్ని భావిస్తాం. సంక్రమణం అంటే మారడానికి సిద్ధపడటమే!
శరీరాన్ని, బుద్ధిని, ఆధ్యాత్మికతను, నిర్వీర్యం చేసే మనలోని మలినాలను, దుర్గుణాలను, దేన్నైనా సరే విషంలా భావించి త్యజించాలి. త్యజించడం అంటే అవాంఛనీయ అలవాటును వదిలేసి దాని స్థానంలో , మంచి అలవాటును స్వీకరించేందుకు , సాగించేందుకు సిద్ధంగా ఉండడానికి సంకేతంగా భోగి పండుగ జరుపుకుంటున్నాం!

## "మకర సంక్రాంతి"

ద్వాదశ రాశులలో సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడాన్నే సంక్రాంతి అంటారు. సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు ఉంటాయి. పుష్య మాసంలో హేమంత ఋతువులో శీత గాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించగానే వచ్చే మకర సంక్రాంతి ఎంతో విశిష్టమైనది. మకర సంక్రాంతి రోజున , సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగు పెడతాడు. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఈరోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరచి ఉంటాయని పురాణాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా పంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు ఈ పండుగ జరుపుకుంటారు కాబట్టి సంక్రాంతి పండుగను రైతుల పండుగగా అభివర్ణిస్తారు.
ఈ భూమిపై సకల జీవరాసుల ఉనికికి కారకుడైన సూర్యనారాయణుని ని " సంక్రాంతి పురుషుని"గా పండితులు అభివర్ణిస్తారు.

## "కనుమ"

సంక్రాంతి వరుసలో వచ్చే చివరి పండుగను కనుమ పండుగ అంటారు. కనుమను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశుపక్ష్యాదులను పూజిస్తారు. సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పనిచేసిన ఆవులను,ఎద్దులను,బర్రెలను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. అంటే ఈ చర్య ద్వారా మనకు సాయం చేసిన వారిని మరిచిపోకూడదు,తిరిగి కృతజ్ఞత చూపాలి అని మన భారతీయ సంస్కృతి సంప్రదాయం తెలియజేస్తున్నది. పక్షులు కూడా రైతన్నకు నేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వేలాడదీస్తారు.ఈ చర్య ద్వారా 'చిన్ని నా బొజ్జకు శ్రీరామ రక్ష' అనే ఆలోచనను వీడి,పరోపకరిగా జీవించాలన్న ఉన్నతమైన ఆలోచన ను మనకు తెలియజేస్తున్నారు. మనకుఈరోజు వనభోజనాలను కూడా నిర్వహిస్తుంటారు.
దక్షిణ భారతదేశంలోని ప్రజలు ఈ పండుగ "మూడు" రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. భోగి రోజు మనలోని దుర్గుణాలను దహింపచేసి, సంక్రాంతి రోజున కృషి ఫలితాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు పట్టం కట్టి, కనుమ రోజు మన జీవనాన్ని సుఖమయము చేస్తున్న పశుసంపదని గౌరవించుతాం. పూర్వులను సంస్మరణ చేస్తూ మన జీవితం ప్రగతి ప్రధాన సాగిపోవాలన్నటువంటి గొప్ప పాఠాన్ని, మన దేశ వారసత్వ సంపదలో మన పల్లెటూళ్ల సంస్కృతి సాంప్రదాయాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని మనకు పండుగలనే మన భారతీయ సంప్రదాయం ఇలా చెప్పకనే చెప్పాయి.
అందుకే " ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠమెక్కినా, ఎవరె దురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవమ్ము" అన్న రాయప్రోలు సుబ్బారావు గారి ఈ గేయం మనందరికీ చాలా గొప్ప సూక్తి. " భారతీయ పల్లెలే అభివృద్ధికి పట్టుగొమ్ములు" అన్న గాంధీ మహాత్ముని మాటలు ఇప్పటికీ పల్లెటూళ్ల ప్రాముఖ్యతకు నిదర్శనం. "జననీ జన్మభూమిశ్చ-స్వర్గాదపి గరీయసి" అన్న ఆర్యోక్తిని నిజం చేస్తూ మన తరం భవిష్యత్ తరాల వారికి మార్గదర్శకం కావాలని ఆకాంక్షిస్తూ , భావి భారత నిర్మాణకర్తలైన మన వారసులకు భారతీయతను చాటి చెబుతూ మధురానుభూతులతో సుమధుర జ్ఞాపకాలతో ఈ పండుగ ఉండాలని కోరుకుంటూ ఈ సంక్రాంతి ని స్వాగతిద్దాం!

# రూ.4,256 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాండి

**హైదరాబాద్ :**కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు రావాల్సిన నిధులపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. రూ.4,256 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని పీయూష్ గోయల్‌ను కోరారు. అలాగే ధాన్యం సేకరణపై రేవంత్, మల్లు భట్టిలు కేంద్రమంత్రితో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఏఐసీసీ సమావేశంలో పాల్గొనడానికి ఆయన వచ్చారు. రేవంత్ రెడ్డి అంతకుముందు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికతో పాటు నామినేటెడ్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులో భాగంగా ఈ భేటీ జరిగింది.

# ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

ఏ ప్రభుత్వమైనా ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోకూడదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినప్పటికీ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం ముఖ్యమన్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికులు కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఉందన్నారు.
ఆటో కార్మికులకు ప్రతి నెల రూ. 15వేలు భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తమ పొట్ట కొట్టారంటూ ఆటో డ్రైవర్లు ధర్నాలు... నిరసనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. పండుగ సమయంలో ఆటోవాలాల జీవితంలో సంబరం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ బాధలు గట్టెక్కుతాయని భావించారని... కానీ రోడ్డున పడ్డారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమేనని... కానీ బస్సులు దొరక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం పెంచాలన్నారు.

# మా డీఎన్ఏలోనే రాముడి సందేశం ఉంది: కాంగ్రెస్ నేత మల్లు రవి



జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన విషయాన్ని ఈ నెల 22వ తేదీన ప్రతి ఇంట్లో గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లు రవి అన్నారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... శ్రీరాముడి గుడిని అధికార పార్టీ కడుతున్నట్లుగా చెబుతోందని... కానీ ఆ ప్రభువు గుడికి రాజీవ్ గాంధీ హయాంలోనే ఫౌండేషన్ వేశామని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కోర్టు కేసుల కారణంగా తాము కట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఆ రాముడి సందేశం ఉందని వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ చెప్పింది ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. 'రఘుపతి రాఘవ రాజారామ్ పతిత పావన సీతారాం' అని గాంధీ చెప్పారన్నారు.
భద్రాచలంలో ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం జరుగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బేగంబజార్‌లో ఇటీవల తాము ఏపీ ఉపముఖ్యమంత్రిపై చేసిన ఫిర్యాదుకు ఎఫ్ఐఆర్ నమోదు అయిందని తెలిపారు. అధిష్ఠానం ఆదేశిస్తే తాను నాగర్‌కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 16 సీట్లను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# పండుగకు ఊరెళుతున్న వారికి తెలంగాణ పోలీసుల సూచనలు

**సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకునేందుకు జాగ్రత్తలు**

**చుట్టుపక్కల ఇళ్లల్లోని వారికి మీ ప్రయాణం సంగతి చెప్పాలని సూచన**

**ఇంట్లో వదిలి వెళ్లే నగలు, డబ్బు వివరాలపై బహిరంగంగా చర్చించ వద్దని హితవు**




సంక్రాంతి పండుగ నేపథ్యంలో చాలామంది సిటీ వాసులు సొంతూళ్లకు ప్రయాణం అవుతున్నారు. హైవేలు ఇప్పటికే రద్దీగా మారగా హైదరాబాద్ రోడ్లపై వాహనాల రద్దీ తగ్గిపోయింది. బంధువుల మధ్య పండుగను జరుపుకునేందుకు వెళుతున్నామనే సంతోషం వెంటే దొంగల భయం మనసులో ఓ మూల వేధిస్తూనే ఉంటుంది. అయితే, ఈ భయం అక్కర్లేదని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. ఇంటికి తాళం పెట్టి సొంతూళ్లకు వెళ్లే వారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పండుగను సంతోషంగా సెలబ్రేట్ చేసుకోవచ్చని అంటున్నారు.

**పోలీసులు చెప్పిన జాగ్రత్తలు ఇవే..**

ఇరుగుపొరుగు వారిలో మీతో క్లోజ్ గా ఉండే వారికి మీ ప్రయాణం వివరాలు చెప్పండి. ఎప్పుడు వెళు తున్నది, ఎప్పుడు తిరిగొచ్చేది చెప్పి మీ ఇంటిపై ఓ కన్నేసి ఉంచాలని కోరండి. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే మీకు ఫోన్ చేసి చెప్పాలని సూచించండి.
ప్రయాణం నేపథ్యంలో ఇంట్లో వదిలివెళ్లే విలువైన ఆభరణాల వివరాలు కానీ వస్తువుల వివరాలపై కానీ బహిరంగంగా చర్చించుకోవడం చేయొద్దు. నగలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో జాగ్రత్తగా దాచిపెట్టండి. బయటకు కనిపించకుండా జాగ్రత్త పడండి.
వీలైతే ఇంట్లో సీసీటీవీ కెమెరాను అమర్చుకోవడం మంచిది. దీనివల్ల మీరు ఎక్కడున్నా మొబైల్ ఫోన్ తో ఇంటిపై ఓ కన్నేసి ఉంచవచ్చు. దొంగల భయం లేకుండా నిశ్చింతగా ఉండొచ్చు.
ఇంట్లోని బీరువా తాళాలు మీతోనే తీసుకెళ్లండి. ఇంటికి తాళం వేశాం కదా అని నిర్లక్ష్యంతోనో ఎక్కడైనా పోతాయనే భయంతోనో ఇంట్లో వదిలి వెళ్లొద్దు.
ఇంటికి వేసేందుకు మంచి నాణ్యత కలిగిన తాళం ఉపయోగించండి. డోర్ కు వేసిన తాళం కనిపించకుండా పై నుంచి కర్టెన్ వేయడం శ్రేయస్కరం. ఇంట్లో ఎవరూ లేరనే విషయం చూసే వాళ్లకు ఇట్టే తెలిసిపోకుండా ఇది ఉపయోగపడుతుంది.
మెయిన్ హాల్ లో ఓ లైట్ వేసి ఉంచడం ద్వారా ఇంట్లో ఎవరైనా ఉన్నారనే భ్రమ కలిగించవచ్చు. కొంతవరకు ఇది దొంగలను మీ ఇంటికి దూరం పెడుతుంది.

## మేలుకో యువతరమా..! గ్రామాల్లో గుడుంబా నిషేధానికి శ్రీకారం, శభాష్ పోలీస్ అన్న

- "మత్తు వీడు పనిముట్టు పట్టు"
- "గుడుంబా దాటికి రోడ్డున పడుతున్న మధ్యతరగతి కుటుంబాలు"
- "సామాజిక ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేందుకు పోలీసే కానక్కర్లేదు బాధ్యతగల పౌరుడైతే చాలు,"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"ములుగు జిల్లా లోని మారుమూల గిరిజన ప్రాంతాలలో గుడుంబాచే మానసికంగా, శారీరికంగా, బాధింపబడుతున్న. మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని, వెంకటాపురం మండల పోలీస్ శాఖ చొరవతో తీసుకున్న కీలక నిర్ణయమే" గుడుంబా నిషేధం, ఈ రోజు అనగా శనివారం ఉదయం బెస్త గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులతో అనగా, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు మరియు రైతులు యువత సమక్షంలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించడమైనది. ఇందులో ప్రధానంగా బెస్త గూడెం గ్రామంలో గుడుంబా తయారీ అమ్మకం ను నిర్మూలించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి గ్రామస్తులతో చర్చించడం జరిగినది. గ్రామంలో ఉన్న ప్రతి యువకుడు ఒక యూనిఫామ్ లేని పోలీసుగా గ్రామంలోని గుడుంబా నిర్మూలన సహకరించవలసిందిగా గ్రామ యువతను కోరడమైనది, అదే విధంగా గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా గ్రామస్తులను కోరడమైనది గ్రామలలో జరిగే కోడిపందాలు పేకాట ఇతర కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసువారికి సమాచారం అందించవలసిందిగా పోలీసు వారి ఫోన్ నెంబర్లను గ్రామస్తులకు ఇవ్వడం అయినది. ఈ క్రమంలో వెంకటాపురం ఎస్సై, మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక. ఇంటి వద్దనే ఉండే యువత ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడద్దని, అదేవిధంగా తమకు ఉన్న వ్యవసాయ భూములను గూర్చి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి కష్టంలో భాగస్వాములు కావాలంటూ. పిల్లలు ఇంతటి విజ్ఞానానికి కారణం కావడానికి కృషి చేస్తూ, తల్లిదండ్రులు ఖర్చుపెట్టిన ప్రతి రూపాయిని జ్ఞాపకం చేసుకుంటూ, నేటి యువత అక్రమ మార్గాల్లో కాకుండా సక్రమ మార్గాల్లో నడవాలి అంటూ, వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ అర్, అశోక్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై తో పాటు ఏ.ఎస్.ఐ మరియు పోలీస్ బృందం సి.ఆర్.పి బలగాలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరల పైన అవగాహనా సదస్సు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న చేగుంట ఏ ఎస్ ఐ రాంబాబు






సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి:మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయి పేట గ్రామంలో మెదక్ జిల్లా పోలీస్ శాఖ మరియు చేగుంట ఎస్ఐ హరీష్ గౌడ్ అధ్వర్యంలో మేలు కొలుపు కళ బృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజంలో జరిగే ప్రమాదాలపై ముడ నమ్మకలపై ఆన్లైన్ మోసాలపై మరియూ వివిధ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, ఏస్ఐ రాంబాబు, సురేందర్, జనార్దన్, విఠల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారుల ప్రతిభ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13, హైదరాబాదులో హెచ్ సి సి ఏ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర జట్టు ఎంపికల్లో బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ఎస్ గురువిద్వాన్ మణికంఠ మన్విత ఇద్దరూ అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు. మొదటిగా గురువిద్వాన్ నాలుగు మ్యాచ్లో గాను 307 స్కోరు ఇందులో రెండు సెంచరీలు ఒక అర్థ సెంచరీ తో రాష్ట్ర క్రీడాకారుల మీద విరుచుకుపడి విధ్వంసం సృష్టించిన గురువిద్వాన్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ లో మొదటి స్థానాన్ని పొందాడు అలాగే మాన్విత్ బౌలింగ్లో బాటిల్ లో అద్భుత ప్రతిబను కనబరిచి రాష్ట్ర జట్టి ఎంపికలో మొదటి స్థానంలో ఉన్నారు ఒక జిల్లా నుంచి మొదటిసారిగా హైదరాబాద్ క్రీడాకారులతో వారిపై ఆధిపత్యాన్ని ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్రంలో మన జిల్లాలకి వన్నతిస్తున్నటువంటి గురువిద్వాన్ మాన్వితికి పలువురు పెద్దలు ప్రశంసలు అందజేశారు వీరికి ఇంకా అందరూ ప్రోత్సాహాన్ని అందిస్తే తప్పకుండా మీరు భారత జట్టుకి ఆడగలరని విశ్వాసాన్ని కోచులు తేజ నాయుడు, లలిత్ కుమార్, ఆనంద్ పాల్ విశ్వసిస్తున్నారు.

# పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణ దాడులను ఆపాలి.

- ఆలేరు లో యుద్ధోన్మాది ఇజ్రాయిల్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన వామపక్ష,విప్లవపార్టీలు..




సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13 :గత నూట పది రోజులుగా పాలస్తీనా ప్రజలపై, పసిపిల్లలపై,స్కూళ్లు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఎడతెరిపి లేకుండా,యుద్ధోన్మాది ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దుర్మార్గమైన,దురాక్రమణ, ఆధర్మ యుద్ధం వల్ల వేలాది మంది పాలస్తీనా ప్రజలు,పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయారని,ఇంతటి మారణహోమం వెనక ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికా మద్దతు ఉన్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లేపు అడవయ్య,సీపీఐ,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చెక్క వెంకటేష్,ఎం.ఏ.ఎగ్బాల్, సీ పీ యు ఎస్ ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య లు అన్నారు.
శనివారం నాడు ఆలేరు లో వామపక్ష,విప్లవ పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ,యుద్ధోన్మాది ఇజ్రాయిల్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇజ్రాయిల్,అమెరికా దురాక్రమణ దాడులను ఖండించండి,అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి,యుద్ధం వద్దు శాంతి,సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి,పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ సాగిస్తున్న ప్రజా పోరాటం వర్ధిల్లాలని నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శులు బేజాడి కుమార్,ఇక్కిరి సహదేవ్, చిర బోయిన రాజయ్య, ఇక్కిరి కుమార్,గొట్టిపర్తి శ్రీవాస్ రాజు,నమిలే అంజి బాబు,మార్గోడు సిద్దేశ్వర్,పొన్నబోయిన రవి, మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్,పోతు ప్రవీణ్,చింతకింది సత్యనారాయణ,సాదుల శ్రీకాంత్,శికీలం వెంకటేష్, మొరిగాడి అజయ్,భూపెల్లి రాజు,చెక్క పరుశురాములు, భోనగిరి గణేష్,గ్యాదపాక కిష్టయ్య, వంగాల నర్సింహారెడ్డి, కుర్రి సత్యనారాయణ, పాకాల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## రామమందిరం అక్షింతల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న బానోతు విజయలక్ష్మి

- బానోతు విజయలక్ష్మి బిజెపి నాయకురాలు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,ఇల్లందు లో ఎన్నో ఏళ్లగా ఉన్న హిందువుల కల అయోధ్యలో రామమందిరం నిర్మాణం ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమైందని బిజెపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి తెలిపారు . ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా నేతృత్వం లో కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని. ఇల్లందు టేకులపల్లి మండలంలో రాముడి అక్షింతల పంపిణీ. ఈ కార్యక్రమంలో పాల్గొని అక్షింతలను పంపిణీ చేశారు. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో నిర్వాహకులు అక్షింతల పంపిణీని ప్రారంభించారు. జనవరి 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.అయోధ్యలో ఈ నెల 22న రామ్‌లల్లా (బాల రాముడు) విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు.

## శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజిత అక్షితల వితరన

- పీర్లగూడ గ్రామంలో గ్రామ పెద్ద సమక్షంలో



శేఖర్ గౌడ్ షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 13:(సి కే న్యూస్ ) ఫరూక్ నగర్ మండలంలోని పీర్లగూడ గ్రామంలో శనివారం రోజు శ్రీ అయోధ్య రాముల వారి పూజిత అక్షితలను గ్రామంలోని హిందూ భక్తజనులందరికి ప్రతి ఇంటి ఇంటికి అక్షితలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు,యువకులు ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క అక్షితల వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య....





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13:యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో,బొమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడల్లో ముందున్న ఎంజా నిషా ను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు.క్రీడాకారులు,ప్రజాప్రతినిధులతో కలసి క్రికెట్ ఆడారు,క్రీడాల తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీర్ల ఐలయ్య క్రీడాకారులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యం పేట గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించండి.

- ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతి పత్రం అందజేత.
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా .

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి పంచాయతీ సత్యం పేట గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి పంచాయతీ లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా సత్యం పేట గ్రామాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ఏర్పాటు నుంచి నేటి వరకు అభివృద్ధి నోచుకోలేక పోయింది, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడ చందంగా ఉన్నవి తప్ప పరిష్కరించడంలో విప్లవం చెందలేదు. సీసీ రోడ్డు నిర్మించడంలో ఇండ్ల నిర్మించడంలో మంచినీటి వసతి కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని గత ప్రభుత్వాలకు , అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఉపయోగం లేదని కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయిన ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నారని సింగరేణి బాంబ్ బ్లాస్ట్ వలన ఇండ్లు దెబ్బతింటున్నాయని పోడు చేసుకుంటున్న గిరిజనులు, నాన్ గిరిజనులు కు పట్టాలు ఇవ్వాలని గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడుల దౌర్జన్యాలు ఆపాలని అన్నారు. సత్యం పేట గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి వసతులు కల్పించి వాటర్ ట్యాంక్, బోరు వసతులు కల్పించాలని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ కాంతిని అందించాలని, అంగన్వాడి కేంద్ర ఏర్పాటు చేయాలి, సత్యం పేట గ్రామంలో అంగన్వాడి కేంద్రం శాంక్షన్ ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రంలో కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గంట శ్రీను, డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి రాజు, రుద్రాక్ష పల్లి ఉప సర్పంచ్ దుంప రాఘవులు, సత్యం పేట గ్రామ కార్యదర్శి కందిమల్ల ప్రసాద్, వార్డు నెంబర్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క అర్హులకి అందజేయటమే భారత ప్రభుత్వ లక్ష్యం.

- భారత ప్రధాని నరేంద్ర మోడీ.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామాలలో శనివారం ప్రజలకు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు వివరించటం జరిగినది.
భారత ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజలను ఉద్దేశించి చేసినటువంటి పథకాలలో క్రింది స్థాయి లబ్ధిదారులకు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలను వాటి ఆవశ్యకతను వివరిస్తూ ఇంకా ఆ పథకాలకు అమలు కానటువంటి లబ్ధిదారులందరినీ కూడా ఈ పథకాలలో ఈ పథకాల యొక్క లబ్ధిని పొందాలని వివరిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులుపాల్గొని పథకాల యొక్క ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమాలలో సత్తుపల్లి బీజేపీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, నారాయణ పురం గ్రామ సర్పంచ్ , విలేజ్ సెక్రెటరీ, ఆశా కార్యకర్తలు కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్,రైతులు గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 13:(సి కే న్యూస్ )**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలో సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు

- అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం

రఘుపతిరావు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను, భోగి, సంక్రాంతి, కనుమ గురించి తన ప్రవచనల ద్వారా భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి బాలరాజ్ గౌడ్ అనే భక్తుడు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, ఓం ప్రకాష్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, సుప్ప నరసింహులు, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్ , రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తూరు విషాదం బతుకుజరువు కోసం వచ్చి చిన్నారి పోగొట్టుకున్న దంపతులు

- నీటి బకెట్లో పడి మృతి చెందిన బీహార్ రాష్ట్రానికి చెందిన చిన్నారి



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 13:(సి కే న్యూస్ )** కొత్తూరు మున్సిపాలిటీలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు నీటి బకెట్లో పడి 16 నెలల చిన్నారి మృతి చెందింది. దీంతో చిన్నారి కుటుంబంలో విషాదం నెలకొంది. కొత్తూరు మునిసిపాలిటీ లో బీహార్ రాష్ట్రానికి చెందిన ధర్మేందర్ చోబె దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ధర్మేందర్ చోబె దంపతులు వస్త్ర కంపెనీలో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా పెద్ద కూతురు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అక్కడే వున్న బకెట్లో పడింది. బకెట్ నిండా నీళ్లు ఉండడంతో అందులో మునిగిపోయింది. అయితే కొద్ది సేపటి తరువాత తల్లిదండ్రులు వెతికిన కనిపించకపోవడంతో ఇళ్లంతా వెతికారు. ప్రయోజనం లేకపోవడంతో బయటకు వచ్చి చూడగా షాక్ తిన్నారు. చిన్నరి నీటి బకెట్ లో విగత జీవిగా పడివుంది.

## ఏ ఐ టి యు సి సంఘంలో చేరిన డీ ఏల్ అర్ కార్మికులు .




**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**శనివారం కిష్టారం ఓసి నందు పనిచేస్తున్న డీ ఏల్ అర్ కార్మికులు ఏఐటీయూసీ సంఘం నందు చేరడం జరిగింది.

గత కొంతకాలంగా కిష్టారం ఓసి లో పనిచేస్తున్న అసంఘటితరంగా కార్మికులు గా పనిచేస్తున్న డిఎల్ఆర్ కార్మికులు సంవత్సరాల కాలంగా పనిచేస్తున్నప్పటికీ వారికి ఈరోజు వరకు పిఎఫ్ ఖాతాలను తెరవలేదని అలాగే కోల్ ఇండియా తరహాలో వేతనాలు పెంచాలని వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , కాంట్రాక్టర్ పతినెల 10వ తారీఖు లోపు వేతనాలు ఇవ్వాలని ఈ పై సమస్యలు పరిష్కారం కొరకు పోరాడే సంగం ఏఐటీయూసీ సంఘం ఒకటేనని గుర్తించి కార్మికులు చేరాలని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ భరణి , ఎస్.కె అస్మత్ ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి తడకమల్ల యోబు సమక్షంలో వారు సంఘంలో చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిఎల్ఆర్ కార్మిక సోదరులు ఎస్ రమేష్ ఎన్ నాగరాజు టి నాగేశ్వరరావు ఎస్ కే జానీ, బి సాయికృష్ణ నీ వేణు ఎస్కే హుస్సేన్ కే నరేంద్ర బి శ్రీనివాసరావు టి రామకృష్ణ హెచ్చ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు రాములవారి అక్షతలు



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**అయోధ్య రామమందిరం బాల రాములవారి అక్షతలు గడప గడపకు వితరణ కార్యక్రమం శనివారం సాక్షాత్తూ ఆ అయోధ్య రామమందిరం నుండి వచ్చిన ఈ బాల హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారాముల వారి దర్శనం మరియు అనుగ్రహం చేత అక్షతలు బి.గంగారం అయోధ్య నగరం లో రామనామం జపిస్తూ భక్తులు మనస్సంతా భక్తి శ్రద్ధలతో సంకీర్తన చేస్తూ వితరణ చేశారు.
ఈకార్యక్రమంలో రామ సేవకులు
తుకారాం దంపతులు తమ భక్తిని చాటుకున్నారు.

## వైరా నియోజకవర్గం ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే.బానోత్ మదన్ లాల్ సంక్రాంతి శుభాకాంక్షల



**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హోథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ సంక్రాంతి పండుగ సందర్భంగా వైరా నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ గారు తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి బానోత్ మదన్ లాల్ ఒక ప్రకటనలో శు భాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని లిమదన్ లాల్ అభిలషించారు.పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు,యువతకు లిమాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ హితవు పలికారు.

## రహింకాన్ పేట స్టేజీ పై ఆర్ టి సి సూపర్ లక్జరీ, డీలక్స్ బస్ లు ఆపాలి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మాజీ జెడ్పీటిసి పూర్ణచందర్ రాజు
రాయిగిరి - మోత్కూరు రోడ్డు పై రహింకాన్ పేట స్టేజీ వుంది పోతిరెడ్డిపల్లి, రహింకాన్ పేట, కూరెల్ల, తుక్కాపూర్ గ్రామాల ప్రయాణికులు ఇతర పట్టణాలు వెళ్ళటానికి ఆ స్టేజీ వద్ద బస్ ఎక్కుతారు కాని తొర్రూరు మరియు ఇతర డిపో లకు చెందిన బస్ లు రహింకాన్ పేట స్టేజీ సూపర్ లక్జరీ, డీలక్స్ బస్ లకు ఏర్పాటు చేయలేదు. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు కాలేజీలకు వెళ్ళు విద్యార్థులు కూడ ఇబ్బంది పడుతున్నారు.వెంటనే అట్టి బస్ లకు స్టేజీ ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పీటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, గ్రామాల సర్పంచులు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు

## ఆత్మకూరు మండల పుల్లాయగూడెంలో కేంద్ర ప్రభుత్వ భారత సంకల్ప వికసిత యాత్ర



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండలం మానిక్యనిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధి గ్రామం పుల్లాయి గూడెంలో ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దిలీప్ నాయక్ పిలుపు మేరకు ఆత్మకూరు ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దుశ్యంత్ రాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉజ్వల గ్యాస్ పథకం గురించి ప్రచారం చేసారు వీరు పేదలను వంట గ్యాస్ లేనివారు ఉజ్వల పథకం లో అర్జీ చేసుకోవచ్చని తెలిపారు.
ఈ ప్రచారంలో వైద్య సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు వారి వారి పథకాలు ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బి.వి రాజా రావు మాజి జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బిజేపి మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి గ్యాస్ సిబ్బంది వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహా జననేత మాదిగల ముద్దుబిడ్డ ఉద్యమాల పితామహుడు గౌరవ శ్రీ మందా కృష్ణ మాదిగ అన్న

- ని నూతనంగా ఎన్నికైన mrps జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మరియు msp ఎమ్మార్పీఎస్ నేతలు




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి13.**మాదిగల ముద్దుబిడ్డ మహాజననేత మందకృష్ణ మాదిగ అన్నని ఈరోజు హైదరాబాద్ పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ అన్నని కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన శుభాకాంక్షలు తెలిపి ముందస్తు గా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినరు
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ %ఎంజూ% జిల్లా అధికార ప్రతినిధి సందల శ్రీనివాస్ మాదిగ %ఎంట% జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి మొగిలి పాక సత్తయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుశంగల కుమార్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల జహంగీర్ మాదిగ జిల్లా నాయకులు పల్లెర్ల రామచంద్ర మాదిగ మద్దూరి నర్సింగరావు మాదిగ సలిగంజి బిక్షపతి మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరు హరీష్ మాదిగ లు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ దంపతులు




**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ప్రజలందరికి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.
సంక్రాంతి అంటే పడి పంటలతో రైతన్న పండించే పంటను తీసుకొచ్చి గృహములో గ్రామంలో బంధుమిత్రులతో కలిసి సంతోషంగా గడుపుకునే సమయం అని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి , సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సండ్ర వెంకటవీరయ్య .



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ప్రజలందరికి సండ్ర వెంకట వీరయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి , సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా స్థాయి కరాటే పోటీలు..... నిర్వహణ.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్ నందు కరాటే మాస్టర్ భువనగిరి ముత్యాలు గారి సమక్షంలో జిల్లాస్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా బాలరాజు గారు కరాటే మాస్టర్స్ నర్సింహా, అనిల్ ట్రూస్మా జిల్లా ప్రదన కార్యదర్శి పాలకుర్ల వెంకటేశం, పడమటి మురళీధర్ రెడ్డి, కోంతం బిక్షపతి పాల్గొన్నారు.

CK చంద్రకాంత్ NEWS తెలుగు దినపత్రిక


# దశ దిన కర్మకు హాజరైన డాక్టర్ మట్టా దయానంద్.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండల పరిధి పోచవరం గ్రామానికి చెందిన దేవవరపు సులోచనాదేవి ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.అందులో భాగంగా శనివారం ఆమె దశ దిన కర్మకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పోచవరం గ్రామ యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవవరపు అభిలాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మర్శకట్ల బాలరాజు తాళ్లూరు రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తోటకూర శేషగిరిరావు, ప్రభాకరచౌదరి, దేవభక్తిని కృష్ణకుమారి, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహ దర్శనం కోసం కోటెత్తుతున్న భక్తజనం .......

- భక్తుల కోసం భద్రాద్రిలో వెలసిన బంగారు దేవుడు కల్ప వృక్ష నారసింహస్వామి..
- కోరి ముడుపు కడితే చాలు కోరిక తీరినట్లే.....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,**ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశం నలుమూలల నుండి ప్రతినిత్యం అనేకమంది భక్తులు భద్రాద్రి దివ్య క్షేత్రానికి వస్తున్నారు. రామ దర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహస్వామి ని దర్శించి ముడుపులు చెల్లిస్తున్నారు. శనివారం అందులో సెలవు రోజులు కావడం తో వందల మంది భక్తులు కల్పవృక్షసాలగ్రామ దర్శనం కొరకు రావడం జరిగినది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ కల్పవృక్ష నారసింహ స్వామిని దర్శించి ముడుపు కట్టుకుంటే ఎటువంటి కోరికైనా అనతి కాలంలోనే నెరవేరుతుందని భక్తుల విశ్వాసం. అందులో భాగంగానే ప్రతినిత్యం కొన్ని వందల మంది భద్రాద్రి దివ్య క్షేత్రానికి రావడం కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తికి ముడుపులు కట్టుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో ప్రస్తుతం సంక్రాంతి సెలవులు ఉండడంతో పిల్లాపాపలతో వివిధ రాష్ట్రాల నుండి ఎంతోమంది భక్తులు భద్రాద్రి దివ్య క్షేత్రంలో ఉన్నటువంటి కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తికి మొక్కులు చెల్లించుకోవడానికి వస్తున్నారని అటువంటి వారికి ప్రతినిత్యం అన్న ప్రసాదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కలియుగంలో పిలిస్తే పలికే దేవుడుగా ఎన్నో లీలలు చూపుతున్న కల్ప వృక్షనారసింహ సాలగ్రామ మూర్తిని దర్శించుకోవడం కోసం సామన్న జనంతోపాటు విఐపి లు సైతం బారులు తీరుతున్నారని కోరిన కోర్కెలు తీరిన ఎంతోమంది భక్తులు మళ్లీమళ్లీ రావడంతో ఈ ప్రాంతమంతా రద్దీగా ఉంటుందని అన్నారు. గత కొంతకాలంగా రాజకీయ ప్రముఖులు, సినీ తారలు సైతం కల్ప వృక్ష నారసింహ సాలగ్రామమూర్తిని దర్శనం చేసుకొని ముడుపులు కట్టడానికి వస్తున్నారని అన్నారు.సంతానం ఆర్థిక ఇబ్బందులు,సంతానం,వైవాహిక జీవితం గురించి ప్రతి నిత్యం భక్తులు వస్తుంటారని అందరికి స్వామి వారి దర్శనం కలగాలని ఎవరికి ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా ప్రతి నిత్యం సంస్థ సభ్యులు అందుబాటులో ఉంటారని కృష్ణ చైతన్య స్వామి తెలిపారు .

# బాబా ఇన్ఫ్రా క్రిస్టల్ టౌన్షిప్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు...

- పండుగ శుభాకాంక్షలు తెలిపిన బాబా ఇన్ఫ్రా చైర్మన్ మాజీద్ బాబా






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బాబా ఇన్ఫ్రా క్రిస్టల్ టౌన్షిప్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.ముందుగా టౌన్షిప్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు ఇందులో మహిళలందరూ కలిసి ముగ్గులు వేశారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం ఒకరికొకరు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం బాబా ఇన్ఫ్రా క్రిస్టల్ టౌన్షిప్ చైర్మన్ ఎం ఎ.మజీద్ బాబా అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్షిప్ వాసులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా పనిచేసి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి -13:**ప్రభుత్వ అధికారులు జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రణాళికబద్ధంగా లక్ష్యాలు సాధించి మంచి పేరు సాధించి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

శనివారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివరాలను వివరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని రెండు లక్షల 40వేల 225దరఖాస్తులు వచ్చాయని, 99.68శాతం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నామని, ఈ రోజు మొత్తం ప్రక్రియ పూర్తి చేసుకుంటామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో విజయవంతంగా నడుస్తున్నదని తెలిపారు. తమ ఆదేశాల ప్రకారం జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రభుత్వ శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకుని శాఖల వారిగా సమీక్షిస్తూ సాధించవలసిన ప్రగతిపై సూచనలు, సలహాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అందరూ సహకరించి, సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యే దిశగా పని చేయాలని, గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నా పని తీరులో రాజీ లేకుండా సమర్థవంతంగా పని చేయడం జరిగిందని, ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, కార్యాలయాల చుట్టూ తిప్పించుకునే విధానం మారాలని, త్వరలో సిటిజన్ చార్ట్ తీసుకొస్తున్నామని తెలిపారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, మహిళలు సంతోషంగా ప్రయాణం చేస్తున్నారని, ఇప్పటివరకు మంథని డిపో పరిధిలో 2,12,773మంది మహిళలు, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909మహిళలు జీరో టికెట్టు తో ప్రయాణం సాగించారని, మంథని పరిధిలో 88శాతం, గోదావరిఖని డిపో పరిధిలో 90శాతం అక్యుపెన్సి రేటు చేరిందని తెలిపారు.

సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎంతమంది ప్రయాణం చేస్తారు, ఎన్ని బస్సులు ఆదనంగా కావాల్సి ఉంటుంది అనే విషయం తెలియజేయాలని, మహాలక్ష్మి పథకం అమలు తీరును అధికారులు తనిఖీ చేసి పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని లోటుపాట్లను సవరించే విధంగా సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10లక్షల సదుపాయాన్ని అమలు చేసినప్పటి నుండి జిల్లాలో ఇప్పటివరకు 1081మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి యంత్రాంగం పని తీరు మారి సమర్థవంతంగా అభివృద్ధి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు మోడల్ మున్సిపాలిటీలు గా, కార్పొరేషన్ మోడల్ మునిసిపల్ కార్పొరేషన్ గా మారేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రొటీన్ గా పని చేయకుండా సమర్థవంతమైన విధులను నిర్వహిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పనులను, పెండింగ్లో ఉన్న పనులను ఏ విధంగా పూర్తి చేద్దాం అనే ఆలోచన ఉండాలని, మార్చి లోపల ఎన్ని కంప్లీట్ చేసుకోవచ్చు నివేదిక తయారు చేయాలని, మార్చిలోపల పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, క్యారీ ఓవర్ ఫండ్స్ పనులను పూర్తి చేయాలని అన్నారు. మన ఊరు మన బడిలో ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేసాం, ఇంకా ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి, ఏ ఎ పనులు చేయాల్సి ఉన్నది నివేదిక తయారు చేయాలని, విద్యాపరంగా జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. శాఖా పరంగా చేపట్టే కార్యక్రమాలలో కొన్ని శాఖల్లో ఇంప్రూవ్మెంట్ ఉండాలని, పనితీరులో మార్పు రావాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా మార్పు తీసుకొని రావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కలెక్టర్ తో సమీక్షిస్తానని శాఖల వారీగా ఇంప్రూవ్మెంట్ కనబడాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం సమర్థవంతంగా పని చేయాలని, అన్ని విభాగాలలో మార్పు కనబడాలి అని, జిల్లాలో గతంలో అల్లకల్లోలం సృష్టించారని, ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా పోలీసులు సహకరించాలని సి.పి. రెమా రాజేశ్వరికి తెలిపారు.

ఖరీఫ్ 2023-24 వరి ధాన్యం సేకరణ కొరకు జిల్లాలో 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు ఒక లక్షా 88వేల 918మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, దీని విలువ 415.77 కోట్లు కాగా, 88శాతం డబ్బులు 365.53కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని మార్కెటింగ్ అధికారి మంత్రికి తెలుపగా, ఈసారి ధాన్యం సేకరణలో తరుగు, తేమ పేరిట ఒక్క రైతు నుండి కూడా గింజ తగ్గింపు తీయలేదని, తీసుకున్న ధాన్యానికి పూర్తి చెల్లింపులు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మార్పు సాధ్యమైందని ప్రతి రైతు సంతోషంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల సాగును ప్రోత్సహించాలని, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, పశు సంవర్ధక శాఖ, డి.ఆర్.డి.ఓ శాఖ పనితీరును పరిశీలిస్తూ ఈ.జి.ఎస్, ఆసరా పెన్షన్ లు, సెర్ప్ యాక్టివిటీస్ పెరగాలని చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధికి ప్రోత్సహించాలని, వైకుంఠధామా లలో, సెగ్రిగేషన్ షెడ్డుల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని, మెప్మా ద్వారా అర్బన్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. టూరిజం అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

అందరం కలిసికట్టుగా పనిచేసే జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా మార్పు చేయాలని, ప్రణాళికలు రూపొందించుకొని పని చేద్దామని, ప్రభుత్వ పరంగా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు.

ఈ సమావేశంలో అతను కలెక్టర్ జే.అరుణ శ్రీ,, జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఒ చంద్రమౌళి, డీ.ఎస్.ఓ. ఏ. ప్రేమ్ కుమార్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం లో జరిగే పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాండి.- పి డి ఎస్ యు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్యుల సమావేశం భద్రాచలం పట్టణంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె మంజుల, జిల్లా అధ్యక్షుడు ఎ సాంబ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి విద్యారంగంలో నిర్లక్ష్యం చేస్తూ వాస్తవ భౌతిక పరిస్థితుల నుండి విద్యను దూరం చేస్తూ మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా విద్యా రంగన్ని రూపు దిద్దుతు మతపరంగు పులుముతు విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేసే ప్రమాదం ఉందన్ని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చి కార్పొరేట్, ప్రైవేటు పరం చేసి పిండి కొద్ది రొట్టె అనే చందంగా డబ్బున్న వారికే విద్య అన్నట్టు చేయడం మూలనా మెజారిటీ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం అవుతున్నారు అని పేద విద్యార్థులు అసలు విద్యాకే దూరమవుతున్నారని ఇలాంటి విద్యా వ్యతిరేక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తెస్తుంది దానిని విద్యార్థులందరూ వ్యతిరేకించాలని అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఇప్పటివరకు విద్యపై ఎలాంటి దృష్టి పెట్టలేదని గత ప్రభుత్వం అనేక ప్రభుత్వ బడులను మూసివేసి మరికొన్ని బడులను మోసేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని బడుల మూసివేత పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలి అని స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అయినా ప్రభుత్వం పెండింగ్ బకాయిలపై స్పందించడం లేదని తక్షణం ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని లేనిపక్షంలో విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తామని ఇలాంటి అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ రాష్ట్రంలో, జిల్లాలో పి డి ఎస్ యు విద్యార్థులతో మమేకమై ప్రయాణం చేస్తుందని ఈ క్రమంలో నూతన ఉత్తేజంకై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ జనవరి 29వ తేదీన భద్రాచలం పట్టణంలో నిర్వహించ బోతుందని ఈ జనరల్ కౌన్సిల్ విద్యార్థులు యువకులు, కార్మిక వర్గం, రైతాంగం అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి సంపూర్ణ మద్దతును తెలియజేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె గణేష్ జిల్లా నాయకుడు ప్రణయ్ నాయకులు ప్రియంక, చరణ్, సంతోష్, అంజుమ్, సింధు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభవన్ ప్రారంభోత్సవ పూజాకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,**పినపాక నియోజకవర్గ ప్రజానీకానికి ప్రభుత్వ భాగస్వామ్యంతో కల్పించబోయే పలుఅభివృద్ధి- సంక్షేమసేవలను అందించేందుకుగాను నేడు నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ప్రారంభమైన ప్రజాభవన్ టనియోజకవర్గ క్యాంపు కార్యాలయంఉః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు బషీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, మణుగూరు మండల మైనారిటీ అధ్యక్షుడు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మల్లీ కృష్ణ, పినపాక మండల మైనారిటీ అధ్యక్షుడు మదర్ సాహెబ్, గుండాల మైనార్టీ నాయకులు అబ్దుల్ నబీ, బూర్గంపాహడ్ మండల మైనారిటీ ఉపాధ్యక్షుడు నయీమ్, పాషా, చోటే, మోసిన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి.

- సింగరేణి నూతన ఎండి ఎన్ బలరాంకి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె విశ్వనాథ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నాడు గోదావరిఖని (రామగుండం) ఇల్లెందు గెస్ట్ హౌస్ లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వం సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ బలరాం (ఐఆర్ఎస్) గారికి వినతి పత్రాన్ని అందజేశారు, సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత లో పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తూ సేవలందిస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి గత పది సంవత్సరాల క్రితం హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ సింగరేణిలో ఇప్పటికీ అమలు కాకపోవటం బాధాకరం అన్నారు, గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా చిరు జీతాలతో జీవితాలను వెళ్లదీస్తూ ఎవరో ఒకరు రాకపోతారా తమకు న్యాయం చేయకపోతారా తమ జీవితాల్లో వెలుగు నింపకపోతా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సంక్షేమం విషయంలో కూడా యాజమాన్యం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని వారికి ఎలాంటి సామాజిక భద్రత కూడా లేదని ఎండి గారికి వివరించినట్లు ఆయన తెలిపారు, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి,అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులకు 35 శాతం బోనస్ చెల్లించాలి, బొగ్గు గని కార్మికుల 11 వ వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వర్తింప చేయాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, అనివార్య పరిస్థితుల్లో విధులకు రాలేక పోతే అమలు చేస్తున్న అమానవీయ పెనాల్టీ విధానం రద్దు చేయాలి, పని స్థలాలలో రక్షణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలి, ఓబి డ్రైవర్లను ఆపరేటర్లుగా గుర్తించి తగువేతనాలు చెల్లించాలి, క్వార్టర్ సౌకర్యం కల్పించాలి, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి, సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఓటు హక్కు కల్పించాలి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి అవగాహన ఉన్న అధికారిగా వారికి న్యాయం చేయాలని కోరినట్లు ఆయన విలేకరులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ ప్రసాద్, కే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్ కాలనీ ముగులు పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 13,** భద్రాచలం ద్వారకా నగర్ కాలనీ అధ్యక్షులు భీమవరపు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ యొక్క ముగ్గుల పోటీలో కాలనీ వాస్తవ్యులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ యొక్క ముగ్గుల పోటీలకి న్యాయ నిర్ణీతలుగా సుభద్ర మరియు శిరీష కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. వారిరువురూ కాలనీ మహిళలు వేసిన ముగ్గులను పరీక్షించి మొదట విజేతగా సుజాత. రెండవ బహుమతి పూజిత. మూడవ బహుమతి మోక్షిత ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి తెల్లం వీణ పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు అందరికీ కమిటీ సభ్యులు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షులు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న మనమందరం సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ అన్ని విధాలుగా మంచి జరగాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి వెంకట్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నవీన్ శ్రీనివాస్ శ్రీను నాగబాబు హరీష్ నవీన్ మానే కమల పాల్గొన్నారు

# పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్....



**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13 :**సంక్రాంతి వేళ ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరడంతో జాతీయ రహదారులపై శనివారం భారి రద్దీ నెలకొంది. హైదరాబాద్–విజయవాడ హైవేపై చౌటుప్పల్ వద్ద ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయినట్లు సమాచారం. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో నెమ్మదిగా కదులుతున్నాయి. వాహనదారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించి ఫాస్టాగ్ ను స్కాన్ చేస్తున్నారు.

# వివేకానందుడి మార్గ సదా ఆచరణీయం..




- యువజన అవార్డు గ్రహీత,సీనియర్ జర్నలిస్టు డా. తిరునగరి శ్రీనివాస్..
- ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్....

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13 :**వివేకానందుడి మార్గం అందరికీ సదా ఆచరణీయమని యువజన అవార్డు గ్రహీత,సీనియర్ జర్నలిస్టు డా. తిరునగరి శ్రీనివాస్,ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్ అన్నారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆలేరు వివేకానంద కూడలిలోని వివేకానంద విగ్రహానికి పూలమాలార్పణ అనంతరం స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా "శ్రీ వివేకానంద సేవా సమితి" ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని వారు మాట్లాడుతూ..మానవ సేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానందుడి మాటలను గుర్తు చేసారు. రక్తదానం చేసి ప్రాణాపాయంలోఉన్నవారిని కాపాడడం వల్ల మన జీవితం సార్థకమవుతుందని,యువకులు వివేకానందుడి మార్గంలో నడచి జీవితం సార్థకం చేసుకోవాలని వారు ఉద్బోధించారు.కార్యక్రమానికి ట్రస్టు అధ్యక్షులు శ్రీ బాదం ప్రకాశ్ అధ్యక్షత వహించి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ట్రస్టు సభ్యులు సూదగాని ఆంజనేయులు, బొక్క మాధవ రెడ్డి,తాడెం పాండు శిబిర నిర్వహణను పర్యవేక్షించారు. హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారు రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో కమటం రమేశ్, దూడల వెంకటేశ్, పత్తి సతీశ్, ఆదర్శ్, విజయ్,



శ్రీధర్, పాండు, పాఠశాల ఆచార్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ, బొడ్డు రమేశ్, మైలబోయిన పావని, దాసి కవిత,పిసికె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి .....

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**సి కె న్యూస్ రామగిరి మండలం, (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి – 13:**శనివారం రామగిరి మండలంలో పర్యటించి కల్వచర్ల గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో నిర్మించిన పల్లె దవాఖానాను మరియు నూతన గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు.

పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్, డిస్పెన్సరీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్ ఏరియా, యోగా, డ్రెస్సింగ్ రూమ్ లను పరిశీలించి, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ



పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసిల్దార్ రామ్ చందర్ రావు, ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్, ఎంపిటిసి సందీప్, గ్రామ వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ మెంబెర్స్, ఇతర ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్, ఎం.ఎల్.హెచ్.పి.– బి. ధీరజ, ఎం.పి.హెచ్. డబ్ల్యూ డి. తార, పి.తిరుమల, ఆశా లు డి.విజయ లక్ష్మీ, ఆర్. రాజ్యలక్ష్మీ, టి. స్వప్న, ఈ.శారద, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 13,**శ్రీ ఆధిత్య సాయి ఎంటర్ప్రైజెస్ పొద్దుటూరి నాగేశ్వరావు తన స్వగృహంలో శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఘనంగా సన్మానించారు. శాలువా పూలమాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం తో పాటు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు సదానందం, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 13,**పేద ఆర్యవైశ్యుల తో పాటు, ఆర్యవైశ్యులకు ఎంతోగానో కళ్యాణం మండప సత్రం ఉపయోగ పడుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, సీఐ కరుణాకర్ అన్నారు. శనివారం కళాసి బస్తీలోని కన్యాక పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని ప్రారంభించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చారు గుండ్ల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యెలుగూరి నగేష్ కుమార్, బసవయ్య, వ్యామసాని రవి, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నగేష్, పసుమర్తి శ్రీనివాస్, గోరంట్ల విజయకుమార్, భాస్కర్, కాటేపల్లి నరేష్, మల్లి కార్జున్ , పుల్లూరు సతీష్, గౌరిశెట్టి పురుషోత్తం, చందా చంద్రశేఖర్, కొప్పురావ్ భాస్కర్ రావు, రాచర్ల వెంకటేశ్వర్లు, భాస్కర్, లగడపాటి సత్యనారాయణ, వేముల వెంకటేష్, సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే జానీ ఉన్నారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడలో లూర్దుమాత టైల్స్ షాపును ప్రారంభించిన మట్టా దయానంద్



**తల్లాడ, జనవరి 13 (సీకే న్యూస్ ప్రతినిధి, విజయ్ న్యూస్):**తల్లాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లూర్దుమాత టైల్స్, మార్బుల్స్ గ్రానైట్ షాపును కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని రాయల బాలరాజుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకంగా ఉండి దినదినాభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు దీవెల కృష్ణయ్య, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, పొన్నం కృష్ణయ్య, అనుమోలు కృష్ణ, తెలంగాణ ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్, కేతేపల్లి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శనక్కాయల నరసింహారావుకు నివాళులర్పించిన గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు



**తల్లాడ, జనవరి 13, ( సీకే న్యూస్ ప్రతినిధి, విజయ్ )** తల్లాడ మండలంలోని నరసింహారావు పేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహారావు మృతి బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, నాయకులు కొమ్మినేని బాబు, సుంకర గోపాలరావు, బాలాజీ, స్థానికులు గ్రామస్తులు ఉన్నారు.

## శనక్కాయల నరసింహారావు దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.మట్టా దయానంద్



**తల్లాడ, జనవరి 13 సికే న్యూస్ ( ప్రతినిధి విజయ్)**తల్లాడ మండలం–నరసింహారావు పేట గ్రామానికి చెందిన కీ"శే"లు శనక్కాయల నరసింహరావు దశదిన కర్మ శనివారం నరసింహారావుపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలువేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కైట్ %డ% స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు "జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్"





- పతంగులు ఎగురవేసి, నృత్యంతో సందడి చేసిన మంత్రులు
- కనువిందు చేస్తున్న దేశీయ, విదేశీ కైట్స్
- 1200 రకాల తీపి రుచులను ఆస్వాదిస్తున్న స్వీట్ లవర్స్
- ప్రజలను ఆకట్టున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ కైట్ ఫెస్టివల్ ను రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు మంత్రులు పొన్నం ప్రభాకర్ శనివారం ప్రారంభించారు అనంతరం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మూడు రోజులపాటు జరుగుతున్న ఈ ఫెస్టివల్ లో అద్భుతమైన కార్యక్రమాలు జరుగుతాయని అలాగే 1200 ల రకాల తీపి రుచులను ఆస్వాదిస్తున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను ఆయన ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది అలాగే భవిష్యత్తులో కూడా ఈ యొక్క సాంస్కృతిక పర్యాటక రంగ విషయాలలో అద్భుతమైన కార్యక్రమాలు చేపడతామని ఆయన మాట్లాడుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, ఎండీ రమేష్ నాయుడు, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. మామిడి హరికృష్ణ, క్లిక్ ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్,, వీణా రాణి రెడ్డి, విఠల్ జోషి, అజిత్, పవన్ సోలాంకీ, తదితరులు ఉన్నారు

## దేశ చరిత్రలో తొలిసారిగా పేదలు భద్రత, ఆత్మగౌరవాన్ని పొందారు

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి




తల్లాడ, జనవరి,13 ( సీకే న్యూస్ ప్రతినిధి : విజయ్ )వికసిత్ భారత యాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు తల్లాడ మండలంలోని వెంగన్నపేట అన్నారుగూడెం గ్రామాలలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు వివరించటం జరిగినది భారత ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజలను ఉద్దేశించి చేసినటువంటి పథకాలలోక్రింది స్తాయి లబ్ధిదారులకు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను వాటి ఆవశ్యకతను వివరిస్తూ ఇంకా ఆ పథకాలకు అమలు కానటువంటి లబ్ధిదారులందరినీ కూడా ఈ పథకాలలో ఈ పథకాల యొక్క లబ్ధిని పొందాలని వివరిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులుపాల్గొని పథకాల యొక్క ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమాలలో ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ సిహెచ్ సౌభాగ్య వైద్యాధికారి డాక్టర్ గోపి అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత వ్యవసాయ అధికారి హసీనా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ప్రధాన కార్యదర్శిగాదె కృష్ణారావు కార్యదర్శులు తొండపు మధు రాయల రమేష్ యువమోర్చా అధ్యక్షులు కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావుఅన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ వేణుగుడురు గ్రామ సెక్రెటరీ చంద్రశేఖర్ ఏఎన్ఎంలు శిరీష పద్మావతి కోఆర్డినేటర్ నాగరాజు శ్రీనివాసరావు ఏజీ మహేందర్ గ్యాస్ ప్రతినిధులుశరత్ బాబుబాబు వెంకటేశ్వర్లుపోస్ట్ ఐబీఎం రావూరి అప్పారావు సురేష్ రైతులుఎల్లంకి వెంకటేశ్వర్లు గోవిందు శ్రీనివాసరావు గోవింద నరసింహారావు ఐకేపీ ప్రతినిధులు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టు మంచన మల్లేశంను పరామర్శించిన ఖుర్షిద్ పాషా.



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 13:యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మంచన.మల్లేశం తండ్రి ప్రముఖ వ్యాపారి మంచన కృష్ణమూర్తి (80)గుప్తా ఈ నెల 06-01-2024న అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైనారు.ఈ సందర్భంగా శనివారం ప్రింట్ మీడియా అధ్యక్షులు ఎం డి. ఖుర్షిద్ పాషా వారికుటుంబసభ్యులను పరామర్శించి ఆలేరు జర్నలిస్టుల సంఘం,యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్ ల తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అయనతో పాటువివిధ పత్రికల జర్నలిస్ట్ లు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,అధికారులు తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రజా సేవతో పార్టీ విస్తరణకు కృషి చేయాలి.




- సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణను ముమ్మరంగా చేపట్టాలి.
- కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారు.
- కూనంనేని నాయకత్వంలో ప్రతి సమస్యను పరిష్కరించుకుందాం.
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 13,పాల్వంచ: కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సిపిఐ మండల, పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదురుకుంటున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీనీ మరింత విస్తరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. 2024 పార్టీ సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణను ముమ్మరంగా చేపట్టాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని నాయకత్వం లో మరింత అభివృద్ధి పనులు చేపించుకొని పాల్వంచ ప్రాంత రూపురేఖలను మార్చుకునేందుకు కృషి చేద్దామని అన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఇండ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహించి, పాలక వర్గం ఏర్పాటు చేయాలని కోరారు. 11 లక్షల ఎకరాల పోడుభూముల సమస్యను అధిగమించేందుకు దృష్టి సారించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పట్టు సాధించాలిని, అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, రానున పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, దుర్గిరాల సుధాకర, వీ పద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేంద్ర చారి, ఇట్టి వెంకట్రావు, జ్యోతుల రమేష్, శెట్టి చేరాలు, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, మన్యం వెంకన్న, కుర్రు రమేష్, జకరయ్య, రవి, కిరణ్, %౦ఎ% పాషా, సంఘమిత్ర, పద్మ, లక్ష్మి, బిక్కులాల్, వేములపల్లి శ్రీను, లావుడియా చందూలాల్, చంచలపురి శ్రీను, బానోత్ రంజిత్, నెల్లూరి సతీష్, బాదే చెన్నయ్య, సారయ్య, జక్కుల లింగేశ్వర్, ఎర్రగడ్డ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతిభోగభాగ్యాలనుప్రసాదించాలి...

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాప రాములు.




సి కె న్యూస్ వలిగొండ ప్రతినిధి బాలరాజు జనవరి 13.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకి శాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాప రాములు భువనగిరినియోజకవర్గ ప్రజలకు భోగి,కనుమ, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో,ధన ధాన్యాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సన్నిహితులు, బంధువుల తోటి ప్రతి కుటుంబం కళకళలాడుతూ సంక్రాంతి పండుగను సరదాగాజరుపుకోవాలని కోరారు.సంక్రాంతి పండుగ ప్రతి ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో నిండి ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు,తన సహచరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవకాంతి....!

సీ కే న్యూస్ :



ఇంటి ముంగిట ముగ్గులు
నవధాన్యాలతో గొబ్బెమ్మలు
ఇంటికొచ్చిన బొడ్డెమ్మలు
పచ్చపచ్చని తోరణాలు
అహ దహన భోగిమంటలు
ఘుమఘుమల పిండివంటలు
హరిదాసుల ఆటపాటలు
గోమాత నాగళ్ళకు పూజలు
పతంగుల ఆకాశ హార్మ్యాలు
రైతుల ధాన్య భండాగారాలు
బందుమిత్రుల తీర్వాటాలు
కోడిపందాల కోలాటాలు
గంగిరెద్దుల విన్యాసాలు
బోసినవ్వులకు భోగిపళ్ళు
బంధాలకు బొమ్మల కొలువులు
కొత్త అల్లుళ్ళ అలకాటలు
బావ మరదళ్ళ సయ్యాటలు
ఆడపడుచుల ఆటపాటలు
కొంగొత్త ఆశల ఆనందాలు
అంబరమంటే సంబరాలు
తెలుగు సంస్కృతికి ఆనవాళ్ళు
ఇంటింటా తెస్తుందీ నవకాంతి
సంప్రదాయ సందడితో సంక్రాంతి

కవి
పాల్వంచ హరికిషన్

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎంపీపీ



సి కే న్యూస్ మంథని ఇన్చార్జి (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 13:ఈరోజు మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీదర్ బాబు అదేశానుసారం రత్నాపూర్ గ్రామానికి చెందిన రావికంటి రమాదేవి,గుండయ్య లకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కును రామగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అందజేశారు.

ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చెంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, నాయకులు కాటం సత్యం, అలీముద్దీన్(చోటామియా) లు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సంక్రాంతి శుభాకాంక్షలు



సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథీరాం నాయక్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ సంక్రాంతి పండుగ సందర్భంగా వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని మాలోతు రాందాస్ నాయక్ అభిలషించారు.పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు,యువతకు మాలోతు రాందాస్ నాయక్ హితవు పలికారు.

# నూతన గ్రామపంచాయతీ భవనం, కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి




సి కే న్యూస్ మంథని, ( జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి -13:మంథని మండలం నాగారం గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం సాయంత్రం పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 16 లక్షలు అంచనా విలువతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్. నిధులు 22.40 లక్షల అంచనా విలువతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యావత్ రాష్ట్రానికి సంబంధించిన ప్రజానీకం మార్పు కోరారని తెలిపారు. నాగారం గ్రామంలో నేను, మా తండ్రి శ్రీపాద రావు చెప్పిన విధంగా మొదలు పెట్టిన ఈ ప్రయాణం అభివృద్ధి, ఇళ్ళ విషయంలో కొనసాగిస్తున్నామని, మిషన్ భగీరథ కంటే ముందే రెండు స్కీములను ప్రవేశ పెట్టడం జరిగిందని మంచినీటి సౌకర్యం కల్పించడం, రోడ్లు వేశామని, దుబారాగా రోడ్లు వేసే ప్రయత్నం చేయలేదని, మనం అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు వేసుకున్నమని, ఆర్థిక క్రమశిక్షణతో వచ్చిన రెవెన్యూను సరైన విధానంలో తీసుకెళ్లి మేము చెప్పిన ప్రతి ఒక్కటి అమలు చేస్తామని తెలిపారు. తప్పకుండా ఒకటి తర్వాత ఒకటి అమలు చేయడం జరుగుతుందని ఓపికతో ఉండాలని, 9 సంవత్సరాల పాటు నా పరంగా నిలబడి, ఎన్ని ఇబ్బందులు ఏర్పడిన ముందుకు నడిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంథని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పబ్బతి వెంకట నరసింహా ను పరామర్శించిన ప్రభుత్వ వి ప్ బీర్ల ఐలయ్య గారు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బతి వెంకట్ నరసింహ గారు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు

## మూడునిరుపేద కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసిన కొట్టం నరేందర్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి చేతుల మీద పంచిన కొట్ట నరేందర్ రెడ్డి
- మంగలిగూడెం గ్రామంలో



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 13:( సి కె న్యూస్ ) కేశంపేట మండలం మంగలిగూడ గ్రామానికి చెందిన కొట్టం నరేందర్ రెడ్డి తన వంతు సాయంగా గ్రామంలోని బర్కం భరతమ్మ, కుర్వపల్లి భారతమ్మ, రాజిరెడ్డి అనే మూడు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల చొప్పున 150 కేజీల బియ్యం మానవ ధృపదంతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి చేతుల మీద ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, ఎంపీటీసీ సురేష్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ జగదీశ్వర్, సర్పంచ్ ఇంద్రమ్మ, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, సంగెం కుమ్మరి నవీన్, లేకపోతే మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ రాఘవేంద్రరావు,కొట్టం కృష్ణారెడ్డి, విమోచన గౌడ్, కురువపల్లి శ్రీను, బర్కత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలైన ఇద్దరు చిన్నారులను ఆదుకోవాలని . విజ్ఞప్తి



( సి కె న్యూస్ ) చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి.13 : మెదక్ జిల్లా ఉమ్మడి చేగుంట మండల్ నార్సింగ్ పట్టణ కేంద్రంలో అనాధలైన ఇద్దరు చిన్నారులు ఉన్నారు వివరాలకు వెళితే కని పెంచిన తల్లిదండ్రులు ఒకరి తర్వాత ఒకరు మృతి చెందగా ఇద్దరమ్మాయిలు అనాధలుగా మారారు , దీంతో మానవతవాదులు ఎవరైనా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు, పట్టణానికి చెందిన తమ్మారెడ్డి బాల్ రెడ్డి, సుప్రియ దంపతులకు ఇద్దరమ్మాయిలు, బాల్ రెడ్డికి మెదడులో రక్తం గడ్డ కట్టి మృతి చెందగా, తలి సుప్రియ పెద్ద పేగు ఆపరేషన్ కాగా చికిత్స పొందుతూ మృతి చెందింది, వీరి కుటుంబం నిరుపేద కావడంతో ఇద్దరు కూతుర్లను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో గ్రామస్తులు చేర్పించారు , 15 సంవత్సరాల పెద్ద కూతురు వినూత్న, మెదక్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదవ తరగతి, రెండో అమ్మాయి స్వాతిక ప్రజ్ఞాపూర్ లో జ్యోతిబా పులే సంక్షేమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నది, కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఇద్దరు పిల్లలకు తన వంతు సహకారం అందించాలని గ్రామస్తులకు కోరారు, దాతలు విరాళాలు ఇవ్వదలచినట్లయితే వారి బ్యాంక్ అకౌంట్ నార్సింగ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3000853971 వేయాలని గ్రామస్తులకు కోరారు

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం సీ కే న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పరస్కరించుకుని ఖమ్మం రూరల్ ఎం.వి. పాలెం లో, ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్, వేణుగోపాల్ నగరంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు సంక్రాంతి పండుగ విశిష్ట తెలిసేలా తమ ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు.ఆయా ప్రాంతాల్లో అత్యుత్తమ ముగ్గులు వేసిన మహిళలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ అభినందనలతో పాటు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ కిట్ ల అందజేత

పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉచితంగా క్రికెట్ కిట్ లను అందచేశారు. భవిష్యత్తులోనూ పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## భూక్యా లాలు నాయక్ దశదిన కర్మకు హాజరై బానోత్ విజయలక్ష్మి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13, భుఖ్య లాలు నాయక్ దశదినకర్మకు హాజరైన బిజెపి నాయకురాలు బానోత్ విజయలక్ష్మి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ,ఇల్లందు నియోజకవర్గం, కామేపల్లి మండలం లోని వారి స్వగృహంనందు లాలు నాయక్ కుమారులు భూక్యా శ్రీను నాయక్ ( రాష్ట్ర అటవీ హక్కుల కన్వీనర్ ), భూక్యా సీతారాములుమరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.

# ఉత్తరాయణ పుణ్యకాలం - సంక్రాంతి శుభప్రదం




ప్రపంచ వ్యాప్తంగా పెద్ద పండుగ సంబురాలు

సంక్రాంతి శుభ సందర్భంగా ప్రత్యేక కథనం.....

తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరితః సూర్యస్య పూర్వస్మాద్రాషే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము.మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ మీన మేషవృషభ మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు పూజలకు సాధనలకు కృషికి అనువైన ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై ఆ తరువాత సింహ కన్య తుల వృశ్చికం ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు ధ్యానానికీ యోగానికీ దీక్షలకు బ్రహ్మచర్యానికి నియమ నిష్టలకు అనువైన ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు.సంక్రాంతి లేదా సంక్రమణం అంటే చేరుట అని అర్థం.

మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి సూర్యుని చలనంలో (రధయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష తుల కటక,మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని సంక్రాంతి పండుగ గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది.

### భోగి:

సంక్రాంతి పండుగలో మొదటిది భోగి పండుగ. దీనిని సాధారణంగా జనవరి 14న జరుపుతారు. ఈ రోజున ఉదయం తెల్లవారక ముందే అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. దీనిని సంవత్సరంలో ఆ కాలంలో ఉండే చలి పారద్రోలటానికే కాక ఇంకో సందర్భంగా కూడా జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లూ తట్టలూ విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంబించటానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు. సాయంత్రం పూట చాలా ఇళ్ళలో స్త్రీలు చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు. ఇంకొంత మంది భోగి పళ్ళ పేరంటం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు బంధువులు సమావేశమై రేగిపళ్ళు శనగలు పూలు చెరుకుగడలు కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చినవారికి తాంబూలాలతో పాటు పట్టుబట్టలు పసుపు కుంకుమలు పెట్టడం ఆనవాయితీ.

### సంక్రాంతి:

రెండవ రోజయిన సంక్రాంతి రోజున పాలు పొంగించి దానితో మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్ళలో అరిసెలు బొబ్బట్లు జంతికలు చక్కినాలు పాలతాలుకలు సేమియా పాయసం పరమాన్నం పులిహోర గారెలు మొదలయిన వంటకాలు చేసి కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి. కాని మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వక పోయినా ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృ తర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో మనము చూసే ఇంకో సుందర దృశ్యం. గంగిరెద్దులను ఆడించే గంగిరెద్దులవారు. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ డోలు సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. అయ్యగారికి దండం పెట్టు అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తారు. కొత్త ధాన్యము వచ్చిన సంతోషంతో మనము వారికి ధాన్యమ్ ఇస్తాము. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

### కనుమ:

మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా ఆ రోజున గారెలు ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో మాత్రం ఈ పండుగలోని రెండవ రోజయిన మకర సంక్రాంతి లేదా లోరీని మాత్రమే జరుపుకుంటారు. కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్ర దేశాన ఆనవాయితీగా వస్తూంది. మాంసా హారులు కాని వారు గారెలతో (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి కనుక దానిని శాకా హార మాంసంగా పరిగణించి కాబోలు) సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం కూడా సాంప్రదాయం.

గొబ్బెమ్మలు పెద్ద వయసు స్త్రీలు ముగ్గులు పెడుతుంటే చిన్న వయసు ఆడపిల్లలు ఆవు పేడతో చేసి పెట్టే గొబ్బెమ్మలు కృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు సంకేతం. ఈ ముద్దల తలమీద కనుపించే రంగుల పూలరేకులు పసుపు కుంకుమలు ఆ గోపికలందరూ భర్తలు జీవించియున్న పునిస్త్రీలకు సంకేతం. ఆ గోపికా స్త్రీల రూపాలకు సంకేతమే గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. సంక్రాంతి రోజులలో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు. దీనిని సందే గొబ్బెమ్మ అంటారు. గొబ్బెమ్మలు పొద్దున పూట ముగ్గులో ఉంచి దానిపై గుమ్మడి పూలుతో అలంకారం చేస్తే చాలా అందంగా ఉంటుంది.

భోగిమం

భోగిలో వేయడానికి భోగిముళ్ళు ఈడ్చుకుని వస్తున్న దృశ్యం మూడు రోజులపాటు సాగే సంక్రాంతి పండుగలో మొదటి రోజున నాలుగు మార్గాల కూడలిలో వేయబడే పెద్ద మంట. అప్పటి నుండి ఇంతకంటే మరింత వేడితో ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నడనే సంకేతం. దక్షణాయంలో ఉండే నిద్ర బద్దకంతో సహా దగ్ధం చేయాలనే సంకేతంతో చీకటితోనే భోగిమంట వేస్తారు. ఇంట్లో ఉండే పాత కలప సామానులు వస్తువులు ఎండుకొమ్మలు లాంటివి భోగి మంటలో వేసి తగులబెడుతారు. వీటన్నిటినీ దారిద్ర్య చిహ్నాలుగా బావించి తగులబెట్టాలంటారు. వేసవిలో వేడికి తగులబడే వాటిని గుర్తించాలనే మరొక సంకేతం కూడా ఇందులో దాగిఉంది.

### భోగిపళ్ళు:

భోగి పండ్లు అంటే రేగుపండ్లు. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన పండుగ. సూర్యుని రూపం. రంగు పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. సూర్య భగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలనే సంకేతంతో బోగిపండ్లు పోస్తారు.

### హరిదాసు :

గొబ్బిళ్ళతో ఇంటి ముందరి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్తు శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం. ఆయన తలమీద మంచి గుమ్మడి కాయా ఆకారంలో గల పాత్ర గుండ్రముగా ఉండే భూమికి సంకేతం దాన్ని తలమీద పెట్టుకొని ఉండటం శ్రీ హరి అయిన తానే భూమిని ఉద్దరిస్తున్నానని అని చెప్పే దానికి సంకేతం. హరినామ కీర్తన చేస్తూ రావడం తను ఏ భోగాలకూ లొంగను కేవలం హరినామ సంకీర్తనకే వచ్చే వాడిననీ తనకు తమపర భేదాలు లేవనీ అందుకే ప్రతి ఇంటికీ తిరుగుతూ వస్తాడనే సంకేతం.

### గంగిరెద్దు :

ముందు వెనుకల చెరో ప్రమదునితో (శివ గణం) ఎత్తైన మూపురం శివలింగాకృతిని గుర్తుచేస్తూ శివునితో సహా తను సంక్రాంతి సంభరాలకు హాజరయ్యానని చెప్పే సంకేతం గంగిరెద్దు. ఆవు లేదా ఎద్దు ఇంటి ముందు ముగ్గులో నిలిచిందంటే ఆనేల ధర్మ భద్దమైనదని అర్థం. జుగోప గోరూప ధరామివోర్వీం అనగా ఆ నేల ఆవుకి సంకేతం ఆ నేలనుండి వచ్చిన పంటకు సంకేతం ముంగిట నిలిచిన వృషభం. మీరు చేసే దానమంతా ధర్మ బద్దమేనంటూ దానిని మేము ఆమోదిస్తున్నామని ఇంటింటికీ తిరుగుతుంటారు.

### పతంగులు ఎగురవేయడం :

సంక్రంతి పండుగ పిల్లలందరికి చాలా ప్రత్యేకమైన పండుగ, అది ఎందువలన అనగా పిల్లలు ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గాలిపటాలతొనే గడుపుతారు. హైదరాబాదులో తెల్లవార్లూ పతంగుల హవానే.

మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో...




# ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాభవన్.

**ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుడినవుతా.**

**నిరుద్యోగులకు అండగా ఉంటా.**

**నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశ్తా.**

**ప్రజాభవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కామెంట్స్.**

**ప్రజాభవన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13, మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే అధికారిక నివాసం ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ను శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. తొలుత ప్రజాభవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించారు. ప్రజాభవన్ ప్రారంభోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాయం వెంకటేశ్వర్లు అభిమానులు తరలి రావడంతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు జనసంద్రంతో కిక్కిరిసిపోయాయి. ప్రజాభవన్ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, సహకరించిన అఖిలపక్ష నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకుండా ప్రతి ఒక్క కుటుంబంలో సభ్యునిగా అండగా ఉంటానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని అన్నారు. తన జీవితమంతా పినపాక నియోజకవర్గం తో ముడిపడి ఉందన్నారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో పోరాటలలో పాల్గొన్నానని, మూడు సార్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా లోని ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం లోని పెండింగ్ పనులను దశల వారీగా నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తానని అన్నారు. ప్రజాభవన్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజాభవన్ లో నేరుగా తనని కలిసి తమ సమస్యలు తెలిపితే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత నాయకులు పెట్టిన విధంగా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టవద్దని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టవద్దని గౌరవంగా, హుందా తనంగా



ఉండాలని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిసేవిధంగా పని చేయాలని, అడ్డగోలు పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయల మంజూరు చేశారని, ఈ నిధులు అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తా మని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని నిరుద్యోగులకు కూడా అందుబాటులో ఉన్న బిటిపీఎస్, సింగరేణి, ఇతర కర్మాగారలలో ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.